


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 09-11-2022 సంపుటి : 04 సంచిక : 70 పేజీలు : 4 వెల : రూ 3-00


# గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్- 2023 లోగో ఆవిష్కరించిన సీఎం జగన్






తాడేపల్లి: రాష్ట్రానికి పెట్టుబడులే ధ్యేయంగా ముందుకెళ్తున్న సంక్షేమ ప్రభుత్వం.. మరో అడుగేసింది. విశాఖపట్నంలో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్- 2023 లోగోను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి గుడివాడ అమర్నాథ్, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, మారిటైం బోర్డు సీఈఓ ఎస్ షన్‌మోహన్, ఏపీఎంఎస్ఎంఈ చైర్మన్ వంకా రవీంద్రనాథ్, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏపీటీపీసీ చైర్మన్ కె రవిచంద్రారెడ్డి, పరిశ్రమలుశాఖ సలహాదారు ఎల్ శ్రీధర్, ఏపీఐడీసీ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, సీఐఐ ఏపీ చైర్మన్ ఎస్ నీరజ్, ఏపీఐడీసీ డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# విభజన సమస్యలపై 23న కేంద్ర హోంశాఖ సమావేశం




న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై ఈ నెల 23న కేంద్ర హోంశాఖ సమావేశం నిర్వహించనున్నది. హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా నేతృత్వంలో భేటీ జరుగనున్నది. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సమాచారం పంపిన హోంశాఖ.. భేటీకి తప్పనిసరిగా రావాలని కోరింది. భేటీలో విభజన సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇంతకు ముందు సెప్టెంబర్ 27న భేటీలో ఏడు ఉమ్మడి అంశాలపై కేంద్రం చర్చించింది. ఏపీకి సంబంధించి ఏడు అంశాలపై కేంద్ర అధికారులు చర్చించారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలు, అంశాలు పదేళ్ల లోపు పూర్తి చేయాలని నిబంధన ఉన్న విషయం తెలిసిందే.ఆ నిబంధనకు అనుగుణంగా రెండేళ్లలో చట్టం అమలులోకి వచ్చి పదేళ్లు పూర్తి కానున్నది. గత ఎనిమిదేళ్లు పలు సమస్యలు ఇంకా పెండింగ్ ఉన్న నేపథ్యంలో ఈ సమస్యలను పరిష్కరించాలని, తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని భావిస్తున్నట్లు సమాచారం. సెప్టెంబర్ 27న జరిగిన సమావేశంలో ఎలాంటి నిర్ణయాలపై ఏ కొలిక్కి రాలేదు. అలాగే ఈ సారి ఏపీ రాజధాని అంశాన్ని సైతం సమావేశం ఎజెండాలో ప్రస్తావించారు. అమరావతికి రైల్వే కనెక్టివికి సంబంధించిన అంశాలను ఎజెండాలో కేంద్రం చేర్చింది. గత సమావేశంలో జరిగిన 14 అంశాలతోనే మరోసారి భేటీ జరుగనున్నది.

# విశాఖకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

## వేదికను పంచుకోనున్న సీఎం జగన్

## 11వ తేదీ సాయంత్రం వైజాగ్ చేరుకోనున్న మోడీ

విశాఖపట్నం ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనకు విచ్చేస్తున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారయింది. ఈ నెల 11న సాయంత్రం మధురై విమానాశ్రయం నుంచి బయల్దేరి రాత్రి 7.25 గంటలకు విశాఖ విమానాశ్రయానికి ఆయన చేరుకుంటారు. రాత్రికి చోళ షూట్ లో బస చేస్తారు. 12 తేదీ ఉదయం చోళ షూట్ నుంచి ఆంధ్ర యూనివర్శిటీకి చేరుకుంటారు. అక్కడి నుంచే రూ. 10,742 కోట్ల విలువైన ఐదు కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో పాటు ఇప్పటికే పూర్తయిన రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. ఉదయం 10.30 నుంచి 10.45 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్ కూడా హాజరవుతారు. ఈ కార్యక్రమం అనంతరం 12 గంటలకు విశాఖ నుంచి బయల్దేరుతారు. మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో పోలీసులు, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధాని ప్రయాణించే రహదారికి ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు.

# పవన్ కల్యాణ్ పై రోజా వివాదాస్పద వ్యాఖ్యలు!

అమరావతి నవంబర్ 8 ప్రతిపక్ష నేతలపై ఒంటి కాలిలో లేచేవారిలో వైఎస్సార్సీపీ నేతల్లో ఒకరైన ఆర్కే రోజా పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక కొంతవరకు విమర్శలు తగ్గించారు. మళ్లీ ఇప్పుడు ఓ రేంజులో ప్రతిపక్ష నేతలపై ధ్వజమెత్తుతున్నారు. తాజాగా ముఖ్యంగా జనసేనాని పవన్ కల్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబు నారా లోకేష్లపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాజాగా కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఇటీవల కాలంలో రోజా ప్రముఖ దేవాలయాలన్నింటిని సందర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో



ప్రతిపక్ష నేతలపై నిప్పులు చెరుగుతున్నారు. తాజాగా పవన్ కల్యాణ్ లక్ష్యంగా రోజా హాట్ కామెంట్స్ చేశారు.రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కల్యాణ్ ఓ కరివేపాకు అని ఆంధ్రప్రదేశ్ పర్యాటక మంత్రి ఆర్కే రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. అందరినీ కరివేపాకులా వాడుకుని వదిలేయడం చంద్రబాబు నైజమని తీవ్ర విమర్శలు చేశారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని ఏర్పాటు చేసినప్పుడు పచ్చ పత్రికలు చానళ్లు ఎత్తుకున్నట్టే ఎత్తుకుని ఆయనను కిందపడేశాయని గుర్తు చేశారు. దీన్ని పవన్ కల్యాణ్ గుర్తు పెట్టుకోవాలన్నారు.ఇప్పటం గ్రామం మంగళగిరి నియోజకవర్గంలో ఉందని రోజా గుర్తు చేశారు. అక్కడ ఏదైనా జరిగితే చంద్రబాబు కుమారుడు లోకేష్ వెళ్లకుండా పవన్ కళ్యాణ్ను కరివేపాకులా చంద్రబాబు ముందుకు తోశారని రోజా హాట్ కామెంట్స్ చేశారు.జనసేన అంటే సైకో సేనలా రౌడీల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని రోజా మండిపడ్డారు. ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.పరిపాలనా వికేంద్రీకరణ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా మూడు రాజధానుల ప్రతిపాదనకు కట్టుబడి ఉన్నారని రోజా చెప్పారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మరోవైపు దేవాలయాలకు వచ్చినప్పుడు రాజకీయ ప్రసంగాలు చేయడం ఏమిటని ఆమెపై విమర్శలు వస్తున్నాయి. తిరుమలలో సైతం కొండపైన ఎలాంటి రాజకీయ ప్రసంగాలు చేయకూడదని నిబంధనలు ఉన్నా వాటిని ఆమె తోసిరాజని వ్యవహరిస్తున్నారని విమర్శలు రేగుతున్నాయి. అయినా రోజా లెక్కచేయడం లేదు. జనసేనాని పవన్ కల్యాణ్పై రోజా తాజా వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు ఎలా స్పందిస్తారో వేచిచూడాల్సిందే!

# ఇంద్రకీలాద్రి మూసివేత



విజయవాడ రాహుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణము కారణంగా అమ్మవారి ప్రధానాలయం మూసివేసారు. ఉదయం 8 గంటల నుంచి ఇంద్రకీలాద్రి పై అమ్మవారి ప్రధాన ఆలయం తో పాటు ఉపాలయాలు మూసివేసారు. గ్రహణ మోక్షకాలం అనంతరం సాయంత్రం 06-30 నిముషాలకు అమ్మవారి ప్రధానాలయము, ఉప ఆలయముల కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అర్చన, మహానివేదన, హారతి ఇచ్చి మరోసారి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు మూసివేసారు. ఉదయం 8 గంటల లోపుగా ఉన్న సుప్రభాత సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం, నవగ్రహ శాంత్రి హోమం, రుద్రహోమంలు మాత్రమే భక్తులకు అనుమతి ఇచ్చారు. తర్వాత ప్రారంభమయ్యే లక్ష కుంకుమార్చన, శాంతి కళ్యాణం, శ్రీ చక్ర నవావరణార్చన, చండీహోమం, పంచ హారతులు, పల్లకీ సేవ మొదలైన సేవలన్ని రద్దు చేసారు. బుధవారం ఉదయం యధావిధిగా అన్ని దర్శనములు, ఆర్జిత సేవలు పునః ప్రారంభం అవుతాయి. ఆలయ అర్చకులు శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ గ్రహణ సమయంలో నది ఒడ్డున జపాలు యడం ఇష్ట దైవాన్ని ఆరాధిస్తే మంచిది. మేష రాశి అలాగే కొన్ని రాశుల వారు గ్రహణానంతరం దానాలు చేయడం వల్ల ఇబ్బందులు తొలుగుతాయి. గర్భిణీ స్త్రీలు గ్రహణ సమయంలో బయటికి రాకపోవడం మంచిది. గ్రహణానంతరం విడుపు స్నానం చేసి దానాలు ఇవ్వాలని అన్నారు.

# 'చంద్రబాబు హయాంలో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యారు'



అమరావతి: చంద్రబాబు హయాంలో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యారని, జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఉన్నత చదువులు అందుతున్నాయని ఏపీ బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు.మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైఎస్సార్ హయాంలో గీత వృత్తిదారులకు న్యాయం జరిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఎందరో ఉన్నత చదువులు చదివారని గుర్తు చేశారు. గీత కార్మికులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో ఉపయోగపడిందన్నారు.గీత కార్మికుల జీవిత భద్రత కోసం ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారని, వారు ప్రమాదవశాత్తూ చనిపోతే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు. చంద్రబాబు నిర్ణయంతో పేదలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. గీత ఉపకులాల వారికి సీఎం జగన్ భరోసా ఇచ్చారన్నారు. వైఎస్ జగన్ వచ్చాక విద్యా వ్యవస్థనే సమూలంగా మార్పు చేశారని మంత్రి అన్నారు. ఏపీలో గీత కార్మికులకు లభిస్తున్న లబ్ది మరే రాష్ట్రంలో లేదని, ముఖ్యమంత్రి ఇప్పటికే ఈబీసీల రిజర్వేషన్ నిర్ణయం తీసుకున్నారని వేణు అన్నారు.

# ఆయన ఉన్నంతకాలం టీడీపీ గుడివాడలో గెలిచే ప్రసక్తే లేదు: కాపు సంఘాలు



కృష్ణా జిల్లా: గుడివాడ టీడీపీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావుపై కాపు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రావి వెంకటేశ్వరరావు ఒక రాజకీయ అజ్ఞాని అంటూ మండిపడ్డారు.గుడివాడలో బలమైన వర్గాలైన బీసీ, కాపు వర్గాలకు టీడీపీలో రావి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు.రావి కుటుంబ హయాంలో కాపు వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు. ఏ ముఖం? పెట్టుకుని రంగా వర్ధంతి, జయంతి కార్యక్రమాల్లో రావి పాల్గొంటున్నారని ప్రశ్నించారు. టీడీపీలోని కాపు వర్గాల నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. కాపు వర్గాలకు అన్యాయం చేస్తున్న రావి కుటుంబం ఉన్నంతకాలం గుడివాడలో టీడీపీ గెలిచే ప్రసక్తే లేదని వ్యాఖ్యానించారు.

## 'ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తాం'

తాడేపల్లి: వచ్చే ఏడాది మార్చి 3, 4 తేదీల్లో జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌ను విశాఖపట్నంలో నిర్వహించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు.మంగళవారం సచివాలయం నుంచి అమర్నాథ్ మాట్లాడుతూ.. ' గ్లోబల్ ఇన్వెస్టర్ల మీట్‌ను విశాఖపట్నంలో నిర్వహించాలని సీఎం ఆదేశించారు. గ్లోబల్ ఇన్వెస్టర్లతో ఈ సమ్మిట్



నిర్వహిస్తాం. కోవిడ్ పరిస్థితులను దాటుకుని ముందుకు అడుగులు వేస్తున్నాం. గత మూడేళ్లలో ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్‌లు నిర్వహించలేకపోయారు.ఇప్పుడిప్పుడే ఇతర రాష్ట్రాలు నిర్వహించడం ప్రారంభించాయి. ఎంఎస్ఎంఈలపై కూడా ఫోకస్ పెట్టాం. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. మచిలీపట్నం, భవనపాడు పోర్టులను నిర్మిస్తున్నాం. విశాఖ, కాకినాడ పోర్టులను అభివృద్ధి చేస్తున్నాం. 5 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం కొనసాగుతోంది. రామాయపట్నం పోర్టుకి 2024 జనవరి నాటికి మొదటి షిప్ తెస్తాం. దేశానికి ఏపీనే గేట్‌వేగా మారబోతోంది. ఆర్థికాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించబోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామిక వేత్తలను సమ్మిట్‌కు ఆహ్వానిస్తాం' అని తెలిపారు.

# సంపాదకీయం

బుధవారం 09-11-2022

## మస్క్ చేతిలో పిట్ట భవితవ్యం

ట్విట్టర్ అమ్మకం పూర్తయింది. ఎప్పుడెలా ప్రవర్తి స్తారో అంతుచిక్కని అంతర్జాతీయ వ్యాపారి, ప్రపంచ అపర కుబేరుడు ఎలన్ మస్క్ చేతికి అక్టోబర్ 27న ట్విట్టర్ వచ్చింది. 4400కోట్ల డాలర్లకు జరిగిన కొనుగోలులో ఇది అంతిమ ఘట్టంగా కనిపించవచ్చు. కానీ, అక్కడి నుంచి ఈ సోషల్ మీడియా బుజ్జిపిట్ట భవితపై చర్చ మళ్ళీ మొదలైంది. ట్విట్టర్ కొత్త యజమానిగా ఎలాన్ మస్క్ బాధ్యతలు చేపట్టటంతో ట్విట్టర్ పునాదుల నుంచి మార్పులు ప్రారంభమయ్యాయి. ఖర్చులను తగ్గించుకోటంలో భాగంగా ఎలాంటి వివక్ష లేకుండా టాప్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా చాలా మందిని తొలగించటం అందరిలోనూ గుబులు రేపుతోంది. కంపెనీకి రోజు రూ.34 కోట్లు నష్టం వస్తోందని.. తనకు మరో మార్గం లేదని మస్క్ ఇటీవల ఉద్యోగులకు తెలిపారు. ఉద్యోగికి భారీ షాక్.. తొలగింపుల క్రమంలో హెర్నాన్ అల్వారెజ్ లూయిసికా అనే ఉద్యోగిని ట్విట్టర్ తొలగించింది. అయితే క్యాన్సర్‌తో బాధపడుతున్న కొడుకు కోసం సెలవులో ఉన్న సమయంలో అట్లాంటా ప్రాంతంలో పనిచేస్తున్న అతడిని ఎలాన్ మస్క్ తొలగించటం తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. తనకు చాలా అవసరమైన సమయంలో కొత్త ట్విట్టర్ తనను నిరాశపరిచిందని అన్నారు. క్యాన్సర్‌తో పోరాడుతున్న కొడుకును కాపాడుకునే క్రమంలో సంక్షోభం రావటంపై చింతించాడు. "నా స్నేహితులకు మరోసారి ధన్యవాదాలు. మీరందరూ అద్భుతమైన వ్యక్తులు, ప్రతిభావంతులైన నిపుణులు. తదుపరి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను. మరీ ముఖ్యంగా తాము హెల్త్ ఇన్సూరెన్స్ పొందాలని ఆశిస్తున్నట్లు" లూయిసికా తెలిపారు. ప్రస్తుతం తొలగించబడిన ఈ ఇంజనీర్ 2021 జనవరిలో లింక్డ్ఇన్ ద్వారా ట్విట్టర్‌లో చేరారు. ట్విటర్‌లో లొయిసికా మాత్రమే కాదు, ఇంకా చాలా మంది కష్టాల్లో ఉన్నారని, వారిని సైతం కంపెనీ తొలగించినట్లు సోషల్ మీడియా ద్వారా తెలిసింది. సదరు ఇంజనీర్ పోస్ట్ కు లింక్డ్ఇన్ పేజీలో అనేక మంది స్పందిస్తున్నారు. బంగారం కొనాలనుకుంటున్నారా..!ట్విట్టర్‌లో ఇలాంటి తొలగింపులు చాలానే ఉన్నాయి. ట్విట్టర్‌లో మొత్తం 7500 మందిలో 50% మందిని తొలగించినట్లు తెలుస్తోంది. కంపెనీ ప్రస్తుతం ఆదాయం నెపంతో దాదాపు 3,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించాలని చూస్తున్నట్లు సమాచారం. మరో పక్క టెస్లా నుంచి చాలా మందిని ట్విట్టర్ లోకి ఎలాన్ మస్క్ తీసుకొస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. రెవెన్యూ పెంచుకోవటానికి ట్విట్టర్ బ్లూ సేవల ఛార్జీని నెలకు 8 డాలర్లుగా నిర్ణయిస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు.యాజమాన్యం మార్పుతో సమాచార ప్రమాణాలు క్షీణిస్తాయా అనే శంక రేగుతోంది. ముప్పాతిక శాతం ఉద్యోగాల ఊచకోత మొదలు ధ్రువీకృత ఖాతాదార్లకిచ్చే బ్లూ టిక్ మార్క్‌కై నెలకు 20 డాలర్ల రుసుము ప్రతిపాదన వరకు మస్క్ చేష్టలు గగ్గోలు పుట్టిస్తున్నాయి.వర్తమాన స్థితిని మిత్రులతో పంచుకోవాలన్న జాక్ డోర్సీ ఆలోచనతో 2006లో ట్విట్టర్ మొదలైంది. మైక్రో బ్లాగింగ్ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌గా అమెరికాలో ఏర్పాటైన ట్విట్టర్ ఇప్పుడు 130 కోట్లకు పైగా ఖాతాలతో దానికదే ఓ పెద్ద వ్యవస్థ. ప్రపంచంలో అత్యధికులు వాడుతున్న మొబైల్ యాప్‌లలో 6వ స్థానం ఈ మాటల పుట్టదే. 280 అక్షరాల ట్వీట్‌తో భావావేశాలను వ్యక్తీకరించే ఈ వేదిక వినియోగం భారత్‌తో పాటు జపాన్, జర్మనీ, ఉత్తర అమెరికాల్లో ఎక్కువ. రోజూ 24 కోట్ల మంది దీన్ని చూస్తారని ఓ లెక్క. కొన్నాళ్ళుగా అనేక వివాదాలెదుర్కొన్నా, ప్రత్యామ్నాయ సమాచార, భావప్రకటన వేదికగా అపరిమిత ప్రభావం చూపిన ఘనత ఈ టీనేజ్ యాప్‌దే! రాకెట్ సంస్థ స్పేస్ ఎక్స్, విద్యుత్ కార్ల సంస్థ టెస్లా, బ్రెయిన్‌చిప్ అంకురసంస్థ న్యూరాలింక్, సొరంగ నిర్మాణ సంస్థ బోరింగ్ కంపెనీ ? ఇలా మరో 4 సంస్థలు నడుపుతున్న మస్క్ అత్యధిక ఫాలోయర్లతో ట్విట్టర్‌లో 3వ స్థానంలో ఉన్నారు. ఇప్పుడదే ట్విట్టర్‌కు అధినేతయ్యారు. ఏప్రిల్‌లో కొనుగోలు ప్రతిపాదన చేసి, ఆ తర్వాత ముందు వెనకలాడి, చివరకు ట్విట్టర్ బలవంతంపై కొనుగోలు ప్రక్రియ పూర్చి చేసిన మస్క్ అంతా అవగానే అన్న మాట ? 'పంజరంలోని పక్షికి స్వేచ్ఛ దొరికింది. శుభ సమయం వచ్చేసింది'. వస్తూనే ఆయన సీఈఓ పరాగ్ అగర్వాల్ సహా పలువురికి ఉద్వాసన పలికి, బోర్డు మొత్తాన్నీ రద్దు చేశారు. తోకలేని తుర్రుపిట్ట 'పబ్లిక్' లిస్టెడ్ కంపెనీ నుంచి 'ప్రైవేట్'కు మారింది. అంటే, సదరు వేదికపై విచక్షణాధికారం ఆయనదే! బయటి పర్యవేక్షణ, పరిశీలన తగ్గనున్నాయి. అంటే గతంలోనే పారదర్శకత, జవాబుదారీతనం లేదని విమర్శలెదుర్కొన్న ట్విట్టర్‌లో అవి మరింత క్షీణించవచ్చు. ఇప్పుడు వచ్చీరాగానే తనదైన ముద్రకు ప్రయత్నిస్తున్నారు. ఆయన బృందాలు ట్విట్టర్ సాఫ్ట్‌వేర్ కోడ్‌నూ, పనిలోని వివిధ అంశాలనూ ఆకళింపు చేసుకొనే పనిలో పడ్డాయి. వారంలో 7 రోజులూ, రోజుకు 12 గంటలు పనిచేసి, గడువులోగా ఇచ్చిన పని పూర్తిచేయకుంటే ఉద్యోగాలు ఊడతాయనే భయం తెచ్చారు. తన ఇతర కంపెనీల్లోని నమ్మకస్థుల్ని పదుల సంఖ్యలో ట్విట్టర్‌లో పనికి దింపి, సోర్స్‌కోడ్ సహా అన్నీ చకచకా నేర్చేసుకొమ్మంటున్నారు. కార్ల కంపెనీ నిపుణుడికి కంటెంట్ కథెలా తెలుస్తుందని ఆలోచించట్లేదు. రాత్రికి రాత్రి ట్విట్టర్ రూపుమార్చేయాలని ఆత్రపడుతున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్‌ల స్థాయి మార్కెట్ విలువకు చేరుకోలేక, గత పదేళ్ళలో 8 ఏళ్ళు ఈ తుర్రుపిట్ట నష్టాలే చవిచూసింది. కాబట్టి ప్రతిభావంతుడైన వ్యాపారిగా మస్క్ తొందర అర్థం చేసుకోవచ్చు. కానీ, ట్విట్టర్‌ను కొనేశా కాబట్టి ఏదైనా చేస్తా, అన్ని నిబంధనలకూ అతీతుణ్ణి అనుకుంటే కష్టం. రథసారథిగా ఈ పిచ్చి మారాజు చేపట్టే చర్యలు రేపు ఎదురుతన్నే ప్రమాదం ఉంది. ఈ ఇష్టారాజ్యపు చేష్టలన్నీ మాటల పిట్ట గొంతుకు ఉరి బిగించి, బెదిరిన వాణిజ్య ప్రకటనకర్తలు దూరం జరిగినప్పుడు వీడని నీడలా వెంటాడతాయి. ట్విట్టర్ సంస్థాపకుడు జాక్ కొత్తగా మొదలెట్టిన వికేంద్రీకృత సోషల్ నెట్‌వర్క్ బ్లూస్కై లాంటి వాటి నుంచి పోటీ సరేసరి. వరస చూస్తుంటే, ఈ వ్యవహారంలో తలబొప్పి కడితే కానీ తత్త్వం బోధపడేలా లేదు

# వైసీపీ ట్రాప్ లో జనసేనాని పడ్డారా...

విజయవాడ, నవంబర్ 8,జకీయాలు ఎప్పుడు ఎలా మారిపోతాయో ఎవరూ ఊహించలేరు. రాజకీయాలను మారుద్దామంటూ వచ్చిన వాళ్లను కూడా ఈ రాజకీయం మార్చేస్తుంది. రాజకీయం భ్రష్టుపట్టిపోయిందని.. ప్రశ్నించేందుకు రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పేందుకు తానొస్తున్నానంటూ సినీనటుడు పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. అయితే రాజకీయాలను మార్చేస్తానని వచ్చిన పవన్ కల్యాణ్ చివరకు ఆయన కూడా మారిపోయారు. కాదు కాదు రాజకీయమే పవన్ కల్యాణ్‌ను మార్చేసింది. ఇతర పార్టీల మాదిరిగానే వ్యవహరిస్తున్నారు. సహనం కోల్పోతున్నారు. చెప్పులు చూపించి మరీ వార్నింగ్ ఇస్తు?న్నారు. అంతేకాదు ఇప్పటం గ్రామంలో పవన్ పర్యటన కూడా విమర్శలకు తావిస్తోంది. ఈ అంశాలే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అత్యంత చర్చనీయాంశంగా మారింది. రాజకీయాల్లో ఎంతో ఓర్పు అవసరం అది తెలిసి కూడా పవన్ కల్యాణ్ సహనం కోల్పోవడంపై పలువురు విమర్శిస్తున్నారు. అయితే రాజకీయ విశ్లేషకులు మాత్రం పవన్ కల్యాణ్ అధికార వైసీపీ ట్రాప్‌లో పడ్డారంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆవేశపూరిత ప్రసంగం, హెచ్చరికలు, చెప్పు చూపించడాలు, బూతు వ్యాఖ్యల సారాంశం వైసీపీ ట్రాప్‌లో ఇరుక్కున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాలను మారుస్తా.. ప్రజల పక్షాన నిలబడతా అంటూ రాజకీయ ఆరంగేట్రం చేశారు. జనసేన పార్టీ పెట్టినప్పటి నుంచి ప్రశాంతంగా రాజకీయాలు చేశారు. ఎన్నికల ప్రచారంలోనూ.. ఇతర ప్రెస్‌మీటలలో అప్పుడప్పుడు ఆవేశంగా మాట్లాడినప్పటికీ ఘాటైన విమర్శలు చేయడం చాలా అరుదు. అయితే ఇటీవల కొంతకాలంగా పవన్ కల్యాణ్ తన రాజకీయ శైలిని మార్చేశారు. ఆవేశంతో కూడిన రాజకీయం చేయడం మె?దలు పెట్టారు. ఇందుకు నిదర్శనమే విశాఖ పర్యటనలో చోటు చేసుకున్న పరిణామాలు. మూడు రోజుల విశాఖ పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ సమావేశం పెట్టారు. ఈ సమావేశంలో ఆవేశపూరితంగా మాట్లాడారు. పార్టీ అధినేతగా ఉన్న పవన్ కల్యాణ్ ఒక్కసారిగా చెప్పుతో కొడతానంటూ హెచ్చరించారు. అక్కడితో ఆగిపోలేదు నా కొడకల్లారా అంటూ బూతుపురాణం లంకించుకున్నారు. అప్పటి వరకు పవన్ కల్యాణ్ వైసీపీ మంత్రులను బూతు మంత్రులు అంటూ ఘాటుగా విమర్శించేవారు. జనసేన పార్టీ ప్రశ్నలు వేస్తుంటే దానికి సమాధానం చెప్పకుండా బూతుల మంత్రులు మైకుల ముందు వచ్చి ఊదరగొడుతున్నాయి అంటూ తీవ్ర విమర్శలు చేసేవారు. అలాంటి పవన్ కల్యాణ్ ఒక్కసారిగా చెప్పు చూపిస్తూ... బూతులు తిట్టడంతో రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.ఇదిలా ఉంటే ఇప్పటం గ్రామంలో ఇల్లు కూల్చివేస్తున్నారంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆ గ్రామంలో పర్యటించేందుకు వెళ్లారు. అయితే పార్టీ కార్యాలయం గేటు దగ్గరే పోలీసులు అడ్డుకోవడంతో నడుచుకుంటూ వెళ్లారు. కొంత దూరం వెళ్లాక పోలీసులు అనుమతినిచ్చారు. దీంతో పవన్ కల్యాణ్ కారుపై కూర్చుని వెళ్లారు. ఇప్పుడు ఇదే విమర్శలకు దారి తీస్తుంది. ఒక పార్టీ అధినేత అలా ప్రధాన రహదారిపై కారుపైన కూర్చుంటూ వెళ్లడంపై రాజకీయంగా విమర్శలు పెల్లుబిక్కుతున్నాయి. ఇదే సందర్భంలో పవన్ కల్యాణ్ ఇప్పటం గ్రామంలో ఆవేశపూరితంగా చేసిన వ్యాఖ్యలు సైతం విమర్శలకు తావిస్తున్నాయి. అంతేకాదు పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించి మంత్రులు సైతం కౌంటర్ ఇచ్చారు. ఎక్కడా ఒక్క ఇల్లు కూడా కూల్చలేదని చెప్పుకొచ్చారు. ప్రహరీ గోడలుమాత్రమే కూల్చివేసినట్లు అందుకు తగిన ఆధారాలను సైతం మీడియాకు విడుదల చేశారు. అంతేకాదు పవన్ కల్యాణ్ పర్యటన... వ్యాఖ్యలపై ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రెచ్చగొట్టే ధోరణి ఉండకూడదని పవన్ కల్యాణ్ మాత్రం దానినే అనుసరిస్తున్నారని మండిపడ్డారు. యువతను రెచ్చగొడుతూ... రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారంటూ అధికార పార్టీ విమర్శలు గుప్పిస్తోంది.ఇకపోతే చెప్పు చూపించడం, బూతులు తిట్టడం, ఇప్పటం గ్రామంలో ఆవేశపూరితంగా పవన్ ప్రసంగించడాన్ని ఆ పార్టీ సమర్థించుకుంటుంది. వైసీపీ నేతలు ఆ పరిస్థితిని తీసుకువచ్చారని చెప్తోంది. ప్యాకేజీ ఎక్కడ తీసుకున్నారో చూపించలేరు కానీ ప్యాకేజీ స్టార్ అంటే చెప్పు చూపించక ఏం చూపిస్తారంటూ రివర్స్‌లో ప్రశ్నిస్తున్నారు. ఇదే తరుణంలో బూతుల మంత్రుల కంటే పవన్ కల్యాణ్ ఎక్కువ మాట్లాడలేదని.. విశాఖ పర్యటనలో వైసీపీ నేతలు,. అధికారయంత్రాంగంతో కలిసి సృష్టించిన విధ్వంసం తట్టుకోలేక బ్లాస్ట్ అయ్యారంటూ ఆ పార్టీ నేతలు చెప్పుకొస్తున్నారు. అంతేకాకుండా బూతులు, విమర్శలు, కుళ్లు రాజకీయాలు చేస్తున్న వైసీపీకి ఇలాగే వ్యవహరించాలంటూ చెప్పుకొస్తున్నారు. మరి పవన్ కల్యాణ్ వ్యవహార శైలిని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆదరిస్తారా? లేక గతంలో యువరాజ్యం అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేసిన వ్యాఖ్యల మాదిరిగానే తిరస్కరిస్తారా అనేది వేచి చూడాలి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డైవర్షన్ పాలిటిక్స్, ట్రాప్ పాలిటిక్స్ నడుస్తున్నాయని ప్రచారం జరుగుతుంది. ఇదే విషయాన్ని టీడీపీ పదేపదే చెప్తూ వస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్పుడు విధానాలపై ప్రజల్లో చర్చకు రాకుండా ఉండేందుకు వేరొక అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి దాన్ని డైవర్షన్ చేస్తున్నారని టీడీపీ ఇతర పార్టీలు ఆరోపిస్తు?న్నాయి. తాజాగా ట్రాప్ పాలిటిక్స్ కూడా శ్రీకారం చుట్టిందని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా వైసీపీ ట్రాప్‌లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చిక్కుకున్నారంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వైసీపీ రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తుంటే పవన్ కల్యాణ్ మరింత రెచ్చిపోయి వ్యాఖ్యలు చేస్తున్నారని అవి పార్టీకి చేటు తెచ్చేలా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## మోడీ టూరుకు పవన్ వస్తారా

విశాఖపట్టణం, నవంబర్ 8, ఈ నెల 11న ఏపీ లో ప్రధాని మోదీపర్యటించనున్నారు. దీంతో రాష్ట్ర బీజేపీ అప్రమత్తమైంది. మోదీ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తొలుత ప్రధాని మోదీ విశాఖకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి విజయనగరం జిల్లాకు వెళ్లనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాన చేయనున్నారు. ఈ మేరకు బీజేపీ నేతలు ఇప్పటి నుంచే మోదీ పర్యటన ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. రాష్ట్ర బీజేపీ చీఫ్ సోము వీర్రాజు తో పాటు ఆ పార్టీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తో పాటు సీనియర్ నేతలంతా విశాఖలోనే ఉన్నారు. విశాఖకు రైల్వే జోన్ కోరుతున్న వేళ ప్రధాని మోదీ పర్యటన ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.ఇదిలా ఉంటే బీజేపీ మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్.. మోదీ పర్యటనలో పాల్గొంటారా లేదా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2014 ఎన్నికల్లో బీజేపీకి పవన్ కల్యాణ్ మద్దతు తెలిపారు. అప్పటి నుంచి వీరి స్నేహబంధం కొనసాగుతోంది. అయితే ఇటీవల కాలంలో జనసేన కు, బీజేపీ మధ్య దూరం పెరుగుతోందనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర బీజేపీ నేతల వైఖరిపై పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. దాంతో బీజేపీ అగ్రనేతలు అలెర్ట్ అయ్యారు. రాష్ట్ర బీజేపీ నేతలతో మాట్లాడారు. పవన్‌తో సఖ్యత ఉండాలని సూచించారు. అయినా సరే బీజేపీ నేతలు.. పవన్ కల్యాణ్ కలిసిన దాఖలు కనిపించలేదు.. మేము కలిసే ఉన్నామనే హింట్ కూడా ఇవ్వలేదు. అంతేకాదు పవన్ కల్యాణ్, బీజేపీ నేతలు విడివిడిగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బీజేపీ నేతలు లేకుండా పవన్ కల్యాణ్ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు అటు బీజేపీ నేతలు సైతం జనసేనకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీంతో ప్రధాని మోదీ పర్యటనకు పవన్ కల్యాణ్ వెళ్తారా..?. లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మరో వారంలోనే ప్రధాని మోదీ రాష్ట్రానికి రానున్నారు. ఇప్పటివరకూ అసలు జనసేన నేతలకు కానీ.. పవన్ కల్యాణ్?కు గాని ఎలాంటి ఆహ్వానాలు అందలేనట్లుగా తెలుస్తోంది. పవన్ మోదీ పర్యటనకు హాజరవుతారా అనే ప్రశ్నలకు అటు బీజేపీ నేతలు కూడా సమాధానం చెప్పలేకపోతున్నారు. పవన్?ను ఆహ్వానించారా అనే ప్రశ్నలకు నిశ్శబ్ధం పాటిస్తున్నారు. ఇప్పుడు ఇవే పలు అనుమానాలకు తావిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందా..? ఉండదా అనే ఉత్కంఠ ఆ రెండు పార్టీల దిగువ స్థాయి శ్రేణుల్లో నెలకొంది. మరి పవన్ కానీ, బీజేపీ నేతలు కానీ స్పష్టత ఇస్తారేమో చూడాలి.

# బెంగళూరు నుంచి తిరుపతికి...

తిరుపతి, నవంబర్ 8, యువకులు మత్తు పదార్థాలకు బానిసగా మారి నిండు జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారు. కొందరు యువకులను డ్రగ్స్ కు బానిసలుగా చేస్తూ చిత్తూరు పట్టణ పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున ఎండీఎంయే అనే డ్రగ్స్ అమ్ముతున్న ముఠాకు చెందిన సూడాన్ దేశస్తుడితో పాటుగా మరో ఐదు మందిని చిత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రెండు లక్షల రూపాయల విలువ గల 34 గ్రాముల డ్రగ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం... చిత్తూరు పట్టణంలోని యువత డ్రగ్స్ కి బానిసగా మారుతున్నారని వచ్చిన సమాచారంతో డ్రగ్స్ అక్రమ రవాణా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టి నిందితులను పట్టుకున్నామని ఎస్పీ వెల్లడించారు. ఆదివారం చిత్తూరు టౌన్ పరిధిలోని ఇరువారం జంక్షన్ సమీపంలో బాల త్రిపుర సుందరి దేవస్థానం వద్ద కొందరు వ్యక్తులు డ్రగ్స్ అమ్ముతున్నారని వచ్చిన సమాచారంతో చిత్తూరు టు టౌన్ ఇన్స్పెక్టర్ సిబ్బందితో, తహసీల్దార్ తో సహా ఘటనా స్థలానికి చేరుకుని డ్రగ్స్ అమ్మేందుకు సిద్ధంగా ఉన్న ఎనిమిది మంది వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నించగా ఇద్దరు పరారయ్యారు. మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దాదాపు రెండు లక్షల రూపాయల విలువ చేసే సుమారు 34 గ్రాముల ఎండీఎంయే అనే డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్పీ రిశాంత్ రెడ్డి వెల్లడించారు. చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం అరగొండకు చెందిన సిరాజ్ అనే వ్యక్తి ఉద్యోగరిత్యా బెంగళూరులో పనిచేస్తున్నాడు. సిరాజ్ సూడాన్ దేశానికి చెందిన అహ్మద్ ఒమర్ అహ్మద్ సయీద్ అలియాస్ షాలూఫా అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతనికి డ్రగ్స్ వాడే అలవాటు ఉండడంతో, అహ్మద్ ఒమర్ వద్ది నుంచి సిరాజ్ డ్రగ్స్ కు అలవాటు పడ్డాడు. తర్వాతా ఎండీఎంయే డ్రగ్స్ వ్యాపారం మొదలు పెట్టాడు. చిత్తూరుకు చెందిన సురేష్, ప్రతాప్, తేజ కుమార్, వెంకటేష్ అలియాస్ వెంకీ మార్లీ, జయశంకర్, మోహన్ అలియాస్ సంతోష్, మురళీలతో పరిచయాలు ఉన్న సిరాజ్ వారి ద్వారా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో డ్రగ్స్ బిజినెస్ కు పక్కా ప్లాన్ వేశాడు. సిరాజ్ ఎవరికీ అనుమానం రాకుండా అహ్మద్ ఒమర్, అహ్మద్ సయీద్ ఏ షాలూఫా ద్వారా డ్రగ్స్ తెప్పించుకొని చిత్తూరులో ఉన్న వ్యక్తుల ద్వారా డ్రగ్స్ అమ్మించేవాడు. ఆదివారం ఉదయం అహ్మద్ ఒమర్, అహ్మద్ సయీద్ ను సిరాజ్ చిత్తూరుకు రమ్మని చెప్పాడు. వారి వద్ద డ్రగ్స్ తీసుకుంటుండగా ఆరుగురిని పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులు పరార్ అయ్యారుపొట్లాల రూపంలో ఉన్న రకానికి చెందిన ఎండీఎంయే డ్రగ్స్ సుమారు 34 గ్రాములు, నేరానికి ఉపయోగించిన సెల్ ఫోన్లు, డ్రగ్స్ వాడడానికి ఉపయోగించే 10 సిరంజీలు ,అతర్జాతీయ డ్రైవింగ్ లైసెన్స్, సూడాన్ పాస్ పోర్టు, వీసాలతో పాటు పలు డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై చిత్తూరు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.

# ఇళ్లు కొల్పాయిన వారికి జనసేనా సాయం

గుంటూరు, నవంబర్ 8, గుంటూరు జిల్లా ఇప్పటంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఇప్పటికే ఇప్పటం వెళ్లి స్వయంగా బాధితులను పరామర్శించిన ఆయన తాజాగా వారికి రూ. లక్ష ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మీడియాకు తెలియజేశారు. 'మంగళగిరి నియోజకవర్గంలోని ఇప్పటం గ్రామంలో



వైసీపీ ప్రభుత్వందాష్టీకానికి ఇళ్లు దెబ్బతిన్న వారు, నివాసాలు కోల్పో?యిన వారికి రూ. లక్ష వంతున అందించి అండగా నిలబడాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయించారు. మార్చి14న ఇప్పటం శివారులో జరిగిన జనసేన ఆవిర్భావ సభకు ఇప్పటం వాసులు సహకరించారని, సభా స్థలిని ఇచ్చారని వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి ఇళ్లను కూల్చింది. జేసీబీలను పక్కన పెట్టి, పోలీసులను జె.సి.బి.లను పెట్టి, పోలీసులను మోహరింప చేసి మరీ ఇళ్లు కూల్చివేయడం దారుణం. ఈ సంఘటన రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటన జరిగిన మరునాడే పవన్ కళ్యాణ్ ఇప్పటం సందర్శించి బాధితులను పరామర్శించారు' అని తెలిపారు.'ఇళ్లు దెబ్బతిన్నా ధైర్యం కోల్పోని ఇప్పటంవాసుల గుండె నిబ్బరాన్ని చూసి ఆయన చలించిపోయారు. బాధితులకు జనసేన అండగా ఉంటుందని ప్రకటించారు. వారికి నైతిక మద్దతుతో పాటు ఆర్థికంగా కూడా అండగా నిలబడాలని లక్ష రూపాయల వంతున భరోసాను ఇప్పుడు ప్రకటించారు. ఈ మొత్తాన్ని త్వరలోనే పవన్ కళ్యాణ్ స్వయంగా అందచేస్తారు ' అని నాదెండ్ల తెలిపారు. కాగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులను పవన్ పరామర్శించిన సంగతి తెలిసిందే. స్వయంగా ఇప్పటం వెళ్లిన ఆయన బాధితులను కలుసుకుని పరామర్శించారు.

# విశాఖకే మా రాజధాని

విశాఖపట్టణం, నవంబర్ 8, విశాఖ రాజధాని అంశంపై మంత్రి ధర్మాన ప్రసాదరావు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. సంస్కరణలు చేసే వాళ్లపై వ్యతిరేకత ఎక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సీఎం జగన్ కూడా సంస్కరణలు ప్రవేశపెడుతున్నారని అందుకే ఆయనపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని ధర్మాన తెలిపారు. సంస్కరణలకు ముందే ఫలితాలు రావని.. అందుకే ప్రజల ఆమోదం ఉండదన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందంటే దానికి కారణం సంస్కరణలను అర్థం చేసుకోలేకపోవడమే అని ధర్మాన అభిప్రాయపడ్డారు.సంస్కరణలను చేయని వారిని నిందించాల్సింది పోయి సంస్కరణలు చేసే వారిపై విమర్శలు చేయడం సరికాదని మంత్రి ధర్మాన అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో అనేక పెద్ద ప్రాజెక్టులను తెచ్చామని.. బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్, మూల పేటలో పోర్టుకు డిసెంబరులో శంకుస్థాపన చేస్తామన్నారు. 75 ఏళ్ల రాష్ట్ర సంపద, సంస్థలను హైదరాబాద్‌లో పెట్టామని.. అందుకే వారికి ఆశ కలిగిందన్నారు. అమరావతికి డబ్బులు పెట్టాక వారు పోమ్మంటే ఉత్తరాంధ్ర ఏం చేయాలని ధర్మాన ప్రశ్నించారు. విశాఖ ఉద్యమం కోసం రాజీనామాకు తాను సిద్ధంగా ఉన్నానని.. ఇదే విషయం పార్టీకి చెప్పానని తెలిపారు.రాష్ట్రానికి విశాఖ సెంట్రల్ పాయింట్‌లో లేదని జడ్జిలు మాట్లాడుతున్నారని.. చెన్నై, ముంబై, కోల్‌కతా వంటి రాజధానులు ఆయా రాష్ట్రాల సెంట్రల్‌లో ఉన్నాయా అని మంత్రి ధర్మాన నిలదీశారు. క్యాపిటల్ వస్తే ఇన్వెస్ట్‌మెంట్ వస్తుందని.. పలువురికి ఉపాధి లభిస్తుందని ధర్మాన అన్నారు. కేవలం విశాఖకు మాత్రమే రాజధానిగా అన్ని విధాలుగా అర్హత ఉందన్నారు. అందరినీ ఆదరించే గుణం, సంస్కారం విశాఖ వాసులకు ఉందన్నారు. మూడు రాజధానులు అంటూ పలువురు హేళన చేస్తున్నారని.. విశాఖ మెయిన్ రాజధానిగా ఉంటుందని.. హైకోర్టు పనులు కోసం కర్నూలుకు, అసెంబ్లీ సమావేశాల సమయంలో అమరావతికి ప్రజలు వెళ్తారని పేర్కొన్నారు.

## కడప సర్పంచ్ ల ఆందోళన

కడప, నవంబర్ 8, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలంటూ కడప జిల్లా సర్పంచ్ లు ధర్నాలు, ర్యాలీకి దిగారు. సర్పంచ్ల ఖాతాలోకే నిధులు పడతాయి, పనులు చేపట్టవచ్చని ముఖ్యమంత్రి జగన్ అన్న ప్పటికీ ఇంతవరకూ తమ ఖాతాలో నిధులు వేయలేదని సర్పంచ్ లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ర్యాలీ చేపట్టారు. కడప ఏడు రోడ్ల కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. నిధులు వెంటనే విడుదల చేయకుంటే తాము నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి సర్పంచ్‌లు, పంచాయతీలకు డబ్బులు ఇవ్వడంలేదని ఆరోపించారు. పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి ఈ ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ఇప్పటికైన సీఎం జగన్ స్పందించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రకాశం జిల్లాలో వైసీపీ సర్పంచ్‌ల నిరసనలు చేపట్టారు.అర్థవీడు మండల సమావేశాన్ని బహిష్కరించి అధికార పార్టీ సర్పంచ్‌లు ఆందోళన చేపట్టగా.. కంభంమండలం సర్పంచులు కూడా అదే బాట పట్టారు. మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్క రించి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించారు. సర్పంచులుగా గెలిచి ఏడాదిన్నర అయినా ప్రభుత్వం పంచాయతీకి నిధులు ఇవ్వలేదని.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ పంచా యతీ అకౌంట్లను జీరో చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేయాలని వారు అప్పట్లో డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి నిధులు లేక సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలోని సర్పంచ్‌లు వినూత్నంగా నిరసన చేపట్టారు. నిధుల కోసం సర్పంచ్‌లు మూకుమ్మడిగా వారపు సంతలో బిక్షాటన చేపట్టారు. 14,15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీ ఖాతాలలో జమ చేయాలంటూ మండలంలోని సర్పంచ్‌లు నిరసనగళం విప్పారు. చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ కేంద్రంలో జరిగిన వారపు సంతలో మండలంలోని సర్పంచ్‌లందరూ బిక్షాటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు కేటా యించవలసిన నిధులను పక్కదారి పట్టించ వద్దంటూ సర్పంచ్‌లు ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ.. భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రియుడితో కలిసి వివాహిత ఆత్మహత్య

తిరుపతి ఇష్టం లేని పెళ్లి చేయడంతో ప్రియుడితో కలిసి యువతి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు అనూషకి నాలుగు నెలల క్రితం పోసిబాబుతో పెద్దలు వివాహం చేసారు. ఈ నెల మూడో తేది ప్రియుడు కృష్ణారావుతో కలిసి ఆమె వెళ్లిపోయింది. దీనిపై తూర్పు గోదావరి కోవూరులో మిస్సింగ్ కేసు నమోదు అయింది. ఏడో తేదీ ప్రేమికులు ఇద్దరూ తిరుపతిలో ప్రైవేట్ అతిథి గృహంలో గదిని అద్దెకు తీసుకున్నారు. తరువాత వారు గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈస్ట్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీ బీజేపీ నేతల్లో అసహనం

విజయవాడ, నవంబర్ 8, మోదీ టూర్.. ఇంకో వైపున బీజేపీ నేతల్లో అసహనం పెరిగిపోతున్నాయి. ఏపీ బీజేపీలో నేతల మధ్య సఖ్యత లేకపోవటంతో సాక్షాత్తు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీలో పర్యటించేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయినా కూడా ఆ పార్టీ నేతల్లో మాత్రం చలనం లేకుండాపోయింది. దీంతో పార్టీ నాయకులు తలో మాట మాట్లాడటం, ఆ పైన అధిష్ఠానం నుండి సరైన సమాచారం, సపోర్ట్ లేకపోవటంతో ఏపీ బీజేపీ నేతల్లో అసహనం మరింగా పెరిగిపోతోంది. ఏపీలో బీజేపీ పుంజుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇందుకు అధిష్ఠానం నుండి అందినంత సహకారం లభించటం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో ఎప్పటి నుండో ఉంది. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నా, ఆ ప్రభావం కొద్దోగొప్పో ఏపీపై ఉండాల్సిన పరిస్థితులు ఉన్నా, అలాంటి వాతావరణం ఎక్కడా కనిపించకపోవటంతో బీజేపీ నేతల మనోధైర్యాన్ని దెబ్బతీస్తోంది. ఇందుకు కారణాలు చాలా ఉన్నాయి. కేంద్ర మంత్రులు ఏపీలో పర్యటించినప్పటికీ బీజేపీ నేతలకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యం లేకుండా పోతోంది. దీంతో ఏపీలోని అధికార గణం బీజేపీ నేతలను అంతగా పట్టించుకోవటం లేదనే అభిప్రాయం పార్టీ నేతల్లో వ్యక్తం అవుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు, వాటికి నిధులు విడుదలకు సంబంధించిన సమాచారం కనీసం ఏపీ నేతలకు అందటం లేదు. అంతే కాదు కేంద్ర మంత్రులు ఏపీలో పర్యటిస్తుంటే, బీజేపీ నేతలు చుట్టపు చూపుగా వెళ్లి స్వాగతం పలికి, ఎయిర్ పోర్ట్ నుండి సైడ్ అయిపోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని, పార్టీ నేతల్లో చర్చ జరుగుతుంది. రాష్ట్రానికి కేంద్ర మంత్రి వచ్చినప్పుడు రూట్ మ్యాప్ ను పార్టీ నేతల నుండి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కేంద్ర మంత్రులు ఆయా విభాలకు చెందిన అధికారులు చెప్పినట్లుగా నడుచుకుంటూ, ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీ నేతలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది పార్టీ నేతలకు ఇబ్బందిగా ఉందని ఇప్పటికే బీజేపీ నేతలు అధినాయకత్వానికి విన్నవించినా ఫలితం లేకపోయిందని పార్టీ నేతలు అంటున్నారు. తాజాగా మోదీ పర్యటనకు సంబంధించిన విషయంలో కూడా అసలు పార్టీ నాయకులకు కనీసం సమాచారం అందటం లేదు. పార్టీ పరంగా కార్యకలాపాలను కేంద్ర నాయకత్వం చూసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర పార్టీతో టచ్ లో ఉండి నాయకులకు సమాచారాన్ని అందించాల్సి ఉన్నా ఆ దిశగా సమాచారం అందటం లేదు. ఇదే రీతిలో కేంద్రంలోని మంత్రులు కూడా నడుస్తున్నారని దీంతో పార్టీ నేతల్లో అసహనం పెరుగుతుందని చెబుతున్నారు. మోదీ పర్యటకు సంబంధించిన సమాచారాన్ని కూడా వైసీపీ నేతలు మీడియాకు ప్రకటిస్తే తెలుసుకోవాల్సి వస్తుందని బీజేపీ నేతలు చాలా సీరియస్ గా వ్యాఖ్యలు చేస్తున్నారు. బీజేపీ నేతల అసహనంకు విజయసాయి వ్యవహారం అగ్నికి ఆజ్యం పోసినట్లు అయ్యిందని అంటున్నారు. ప్రధాని ఏపీలో పర్యటిస్తుంటే అంతకంటే ముందుగానే ఆ వివరాలను విజయసాయి మీడియాకు వెల్లడించారు. దీంతో బీజేపీ నేతలు ఖంగుతింటున్నారు. పార్టీ పరంగా కార్యకలాపాల నిర్వహణ, బాధ్యతలు బీజేపీ నేతలు చూసుకోవాల్సి ఉన్నా, ప్రధాని స్థాయిలో అధికారికంగా పర్యటనకు వస్తుంటే, కేంద్ర మంత్రులు, లేదా కేంద్రంలోని అధికారులు ప్రధాని వివరాలు షెడ్యూల్ ను ప్రకటించాల్సింది పోయి విజయసాయి రెడ్డి ప్రకటనలు విడుదల చేయటంపై ఇప్పటికే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. విజయ సాయి ఎలాంటి అధికారంతో ప్రధాని షెడ్యూల్ ను ప్రకటిస్తారని ప్రశ్నించారు. అయినా దీనిపై బీజేపీ అగ్రనాయకత్వం నుండి ఎలాంటి రెస్పాన్స్ లేకుండాపోయింది. ఏపీలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ పై బీజేపీ కోర్ కమిటిలో ఇప్పటికే చర్చ జరిగింది. అయితే ఈ సమావేశానికి నాయకత్వం వహించిన వీర్రాజు ప్రధాని షెడ్యూల్ కు సంబంధించిన సమాచారం కోర్ కమిటిలో ప్రస్తావించలేదు. దీంతో పార్టీ నేతల్లో మరింత ఆగ్రహం వ్యక్తం అయ్యిందని చెబుతున్నారు. రాష్ట్ర పార్టీకి కేంద్ర పార్టీ నుండి కనీసం సమాచారం అందకపోవటంపై కోర్ కమిటి అభ్యంతరం తెలిపింది. కోర్ కమిటికే దిక్కులేనప్పుడు జిల్లా స్థాయిలో ప్రధాని మోదీ పర్యటకు ఎలాంటి రూట్ మ్యాప్ ను ఇస్తామని నేతలు అసహనం వెలిబుచ్చారు. వైసీపీ నేతల వద్దనే పూర్తి సమాచారం ఉంటుందని, పార్టీ పరంగా ప్రధాని షెడ్యూల్ ను కూడా తెలుసుకోలేకపోవటంపై నేతలు విస్మయాన్ని వ్యక్తం చేశారు. అంతే కాదు గతంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా కన్నా లక్ష్మి నారాయణ వ్యవహరించినప్పుడు ప్రధాని నరేంద్ర మోదీకి గన్నవరం ఎయిర్ పోర్ట్ లోకి వెళ్ళి స్వాగతం పలికే వారి జాబితాలో ఆయన పేరే లేకపోయిన అంశాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. దీంతో ఏపీలో మోదీ పర్యటననపై బీజేపీ నేతలు అంటీ ముట్టనట్లే వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

## ఆయిల్ పామ్ రైతులకు కష్టకాలం

రాజమండ్రి, నవంబర్ 8, లాభాల పంటగా కీర్తి గడించిన ఆయిల్ పామ్ సాగు నష్టాల బాట పట్టింది. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్‌పై దిగుమతి సుంకం రద్దు చేయడంతో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. దేశీయ మార్కెట్లో ధరలు పడిపోవడమే ఈ దుస్థితికి కారణమని రైతులు చెబుతున్నారు. వంట నూనెలు ఉత్పత్తి చేసే సంస్థలు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మేలో ఆయిల్‌పామ్ గెలలు టన్నుకు గరిష్టంగా రూ.23,365 ధర ఉండగా, తాజాగా రూ.13,000కు పడిపోయింది. ఇదే ధర కొనసాగితే ఎకరాకు రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు నష్టపోతామని సాగుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని 19 మండలాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. 40,826 ఎకరాల్లో సాగవుతోంది. ఈ ఏడాది మరో ఐదు వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెంచాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది 4,175 ఎకరాల్లో మొక్కలు నాటడం ప్రారంభమైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ధరలు తిరోగమనంలో ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం టన్నుకు రూ.20 వేలు ఇప్పించాలని కోరుతున్నారు. పండిన ఆయిల్‌పామ్ గెలలను గానుగ ఆడించి, ముడి చమురును పెద్దాపురం, నల్లజర్లలోని యర్నగూడెంలలో మిల్లులకు తరలిస్తుంటారు. ఆయా మిల్లుల్లో ప్రతి నెలా సగటు ముడి చమురు నిష్పత్తి (ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో-ఇఒఆర్) ఆధారంగా అధికారులు, వ్యాపారుల కమిటీ ఆయిల్‌పామ్ గెలలకు ధర ప్రకటిస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి మూడో వారంలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ఆయా దేశాల నుంచి క్రూడ్ పామాయిల్ (సిపిఒ) దిగుమతి నిలిచిపోయింది. దేశీయంగా వంట నూనెలను ఉత్పత్తి చేసే కంపెనీలకు ముడిసరుకు కొరత ఏర్పడింది. రైతుల నుంచి ఆయిల్‌పామ్ గెలలను ఆయా కంపెనీలు పోటీపడి కొనుగోలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ పామాయిల్ దిగుమతిపై సుంకాన్ని ఇటీవల ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఆయిల్ కంపెనీలు, ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు ధరలను భారీగా తగ్గించాయి. ఈ ఏడాది జనవరిలో రూ.17,000, ఫిబ్రవరిలో రూ.19,300 మార్చిలో రూ.21,940 ఏప్రిల్‌లో రూ.22,518, మేలో రూ.23,365 చొప్పున ధరలు చెల్లించాయి. ఆయిల్‌పామ్ సాగు దిశగా రైతులు ఆసక్తి చూపించారు. జూన్‌లో టన్నుకు రూ.20,451 చెల్లింపులతో మొదలై ప్రతి నెలా ధరలు తగ్గించుకుంటూ వస్తున్నాయి. జులైలో రూ.16,921, ఆగస్టులో రూ.16,269, సెప్టెంబరు, అక్టోబరులలో రూ.13,058కు ఆయిల్‌పామ్ ధరలు పతనమయ్యాయి. నాలుగు నెలల్లోనే టన్నుకు రూ.10,307కు ధర పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తమవుతోంది.

## రాజోలు ప్రభుత్వ దవాఖానాలో ఆకలికేకలు

రాజోలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజూ రోగులకు ఇచ్చే ఆహారం అందిండంలేదు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో రోగులు ఆకలితో అలమటిస్తున్నారు. గత ఐదురోజులుగా ఆహారం అందక రోగుల ఇక్కట్లు పడుతున్నారు. , కొందరు బయట నుండి ఆహారం కొనుక్కు తెచ్చుకుని తింటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన దిక్కులేని ఓ అనాథ వృద్ధురాలి ఆకలి కేకలు చూసి తోటి రోగులు అధికారులపై దుమ్మెత్తిపోస్తున్నారు. గత సంవత్సనర కాలంగా బిల్స్ క్లియర్ కాకపోవడంతో ఇద్దరు కాంట్రాక్టర్లు చేతులుఎత్తేసినట్లు సమాచారం.

# శ్రీ లక్ష్మికి క్లీన్ చిట్



విజయవాడ, నవంబర్ 8, ఒబులాపురం మైనింగ్( ఓఎంసీ) కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ కేసులో శ్రీలక్ష్మిపై అభియోగాలను కొట్టివేస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. ఈ కేసులో శ్రీలక్ష్మి ఏడాది పాటు జైలులో ఉన్నారు. 2004 నుంచి 2009 వరకు శ్రీలక్ష్మి మైనింగ్ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారు. ఈ కేసుకు సంబంధించి సీబీఐ.. ఆమెపై నేరారోపణకు సంబంధించిన సరైన వివరాలను కోర్టుకు అందించలేకపోవడంతో కోర్టు ఆమెకు క్లీన్‌చిట్ ఇచ్చింది. దీంతో ఓఎంసీ కేసు నుంచి శ్రీలక్ష్మికి ఊరట లభించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ నుంచి ముడుపులు తీసుకున్నారనే అభియోగాలు ఆమెపై ఉన్నాయి. దీంతో సిబీఐ కేసు నమోదు చేయడంతో ఏడాది పాటూ జైల్లో ఉన్నారు. ఒబులాపురం మైనింగ్( ఓఎంసీ) కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం నిర్దోషిగా పరిగణించింది. దీంతో శ్రీలక్ష్మి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులు అయ్యేందుకు అడ్డంకులు తొలగినట్లైంది. కర్నాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కేసులో ఆరో నిందితురాలు శ్రీలక్ష్మి. 2011లో ఆమె అరెస్ట్ అయ్యారు. 2011లో అక్రమ మైనింగు కేసులో అరెస్టవడంతో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఆమెను సస్పెండ్ చేసింది. చంచల్‌గూడ మహిళా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆ తర్వాత షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ తో విడుదలయ్యారు. జైలు నుంచి బెయిల్‌పై విడుదలయిన తర్వాత సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఎత్తి వేసింది. అభియోగాల పై కింది కోర్టు నుండి పై కోర్టు వరకు శ్రీలక్ష్మి తన వాదనలను వినిపించారు. ఇండస్ట్రీయల్ సెక్రటరీగా తన పరిధి దాటకుండా వ్యవహరించారని శ్రీలక్ష్మి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బాధ్యతల నేపథ్యంలో ఓఎంసీ వ్యవహారాలను ఆమె చూశారని న్యాయవాదులు వాదించారు. శ్రీలక్ష్మి మైనింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సమయంలో చాలా మంది ధరఖాస్తులు చేసుకున్నా గాలి జనార్ధన్ రెడ్డికి మేలు కల్గించేలా వ్యవహరించారని సీబీఐ వాదించింది. ఆరు మాసాలుగా ఉన్న లీజును మూడేళ్లకు పొడిగించారని సీబీఐ హైకోర్టులో తన వాదనలను విన్పించింది. 1988 బ్యాచ్‌కు చెందిన శ్రీలక్ష్మి ఉమ్మడి ఆంధప్రదేశ్‌లో గనుల శాఖ కార్యదర్శిగా పనిచేశారు. గనుల కేటాయింపులో ఆయాచిత లబ్ధి కలిగించారన్న ఆరోపణలతో అరెస్ట్ అయి దాదాపు ఏడాది పాటూ జైల్లో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత శ్రీలక్ష్మి తెలంగాణ కేడర్‌లో ఉన్నారు. తెలంగాణ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు వెళ్లాలని దరఖాస్తు చేసుకోగా.. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏపీకి బదిలీ అయ్యారు. ఏపీ కేడర్‌కు రాగానే ఆమెకు పురపాలకశాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చారు. పురపాలకశాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీలక్ష్మికి అబౌ సూపర్‌టైమ్ (హెచ్ఏజీ స్కేల్), లెవెల్ 15కి ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఆ శాఖలోనే ముఖ్య కార్యదర్శిగా నియమించింది. వాటిని 'రెగ్యులర్ ప్రమోషన్లు'గానే పరిగణించారు. ఆమెపై పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల్లో వెలువడే నిర్ణయాన్ని బట్టి పదోన్నతి కొనసాగింపు ఉండనుంది. ఆమెకు అబౌ సూపర్‌టైమ్ స్కేల్ (2), అపెక్స్‌స్కేల్- లెవెల్ 17కి పదోన్నతి కల్పించి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. దాన్ని అడ్‌హాక్ ప్రమోషన్‌గా పేర్కొన్నారు. హైకోర్టు తీర్పుతో ఆమె ఏపీ చీఫ్ సెక్రటరీగా నియమితులు అయ్యేందుకు అడ్డంకులు తొలగిపోయాయి

## సే నో టు డ్రగ్స్

అరకులోయ . అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో యలో సే నో టు డ్రగ్స్ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.శ్రీదేవి ప్రారంభించారు. అల్లూరి జిల్లా పోలీసులు,జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యం లో సే నో టు డ్రగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ యువ త మత్తు పదా ర్థాలకు అలవాటుపడి వాటికి బానిస లుగా మారుతున్నారని,వారికి అవగా హన కల్పించి, కౌన్సిలింగ్ ద్వారా మంచి మార్గంలో నడిపించాలన్నా రు. గిరిజన యువత ఈజీ మనీకి అలవాటు పడుతు న్నారని వారికి ఉపాధి అవ కాశాలు కల్పించి చెడు బాట పట్టకుం డా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏజెన్సీలో గంజాయి కి ప్రత్నామాయ పంటలను పండించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఏజెన్సీలో గంజాయి సాగు. రవాణాల్లో కూడా గిరిజన యువత ఇరుక్కుని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రని వారి కోసమే ఈ సే నో టు డ్రగ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. డ్రగ్స్ అలవాటు జీవితాన్ని నాశనం చేస్తాయని ఇదే విషయాన్ని విద్యార్థుల ను జాగృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా ర్థినులతో కలిసి థింసా నృత్యం చేసి,అరకు కాఫీని రుచిని జస్టిస్ శ్రీదేవి ఆస్వాదించారు. అల్లూరు జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన డాగ్ షోను ఆయుధాలను జస్టిస్ శ్రీదేవి తిలకించారు. అనంతరం మత్తు పదార్థాల కు దూరంగా ఉండా లంటూ భారీ ర్యాలీ నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమా ర్, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్,అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ వాత్సవ పాల్గొన్నారు.

## షాప్స్ తొలగింపు

విశాఖపట్నం అర్ధరాత్రి విశాఖ లో షాప్స్ తొలగింపు తో పేద కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కనీసం ముందస్తు సమాచారమ్ ఇవ్వకుండా తమ షాప్ లు తొలగించడం దారుణం అంటూ దుకాణ దారులు వాపోయారు. ఓల్డు సీబీయం కాంపౌండ్ ఏరియా లో రోడ్డు ప్రక్కన వున్న షాపు లను జీవీఎంసీ అధికారులు తొలగించారు. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన, జీవిఎంసీ అధికారులు విది నిర్వహణ లో బాగంగా ఈ ప్రాంతంలో దుకాణాలు తొలగించారు. ఇప్పటికే ఉషోదయ కూడలి వంటి పలు ప్రాంతాల్లో షాపు లు తొలగించారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న తమ బ్రతుకు లు రోడ్ న పడ్డాయని వాపోతున్నారు

## పోలీసు గన్ మిస్ ఫైర్.. కానిస్టుబుల్ కు తీవ్ర గాయాలు

కొమురం భీం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల పోలీస్ స్టేషన్లో గన్ మిస్ ఫైర్ అయింది. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ గాయపడగా అతని పరిస్థితి విషమంగా ఉంది. కౌటాల పోలీస్ స్టేషన్లో 2020 బ్యాచ్ గుడిపేట బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ సూర రజనీ కుమార్ (29) విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున 4:30 ప్రాంతంలో గన్ మిస్ ఫైర్ కావడంతో కానిస్టేబుల్ తలకు తీవ్ర గాయమయ్యింది. బులెట్ తల భాగం నుండి దూసుకుపోయింది. రజినీ కుమార్ స్వగ్రామం బెల్లంపల్లి మండలం బట్వాన్పల్లి. సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. గన్ మిస్ ఫైర్ అయిందా, లేక రజినీ కుమార్ ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారా అనే కోణంలో సైతం విచారిస్తున్నట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. అతన్ని కాగజ్ నగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కానిస్టేబుల్ పరిస్థితి విషమిస్తుండటంతో హైదరాబాద్ కు తరలించారు.. జిల్లా ఎస్పి కే సురేష్ కుమార్, కాగజ్నగర్ డీఎస్పీ కరుణాకర్, కౌటాల సీఐ బుద్దే స్వామి ఆసుపత్రికి చేరుకుని డాక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# క్రైస్తవులను మోసం చేస్తున్న సియం వైఎస్ జగన్...




కడప నవంబర్ 08:వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి ముదున్నర సంవత్సరము లు దాటినా క్రైస్తవులకు చర్చి నిర్మాణాలకు కాని, కార్పొరేషన్ల ద్వారా సప్పిడి లోన్స్ కాని, జెరూసలేం యాత్రకు కానీ, విదేశీ విద్యకు కానీ, డి ఎస్ సి తదితర కోచింగ్ లకు కానీ ఏ ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయకపోగా క్రైస్తవుల మీద ప్రేమ ఉన్నట్టు మభ్యపెడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి క్రైస్తవులను మోసం చేస్తున్నారని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈట స్వామి దాసు ఆరోపించారు. మంగళవారం కడప నగరం హౌసింగ్ బోర్డు కాలనీ

### టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈట స్వామి దాసు..

లోనీ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు తెలుగు దేశం ప్రభుత్వం లో నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు కొన్ని వేల కోట్లు నిధులు కేటాయించి ఇవ్వడం జరిగిందన్నారు. క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ యిప్పిచ్చి కుట్టు మిషన్లు యిచ్చి వారికి ఉపాధి కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. కడప జిల్లా లో 101 మంది క్రైస్తవులకు సప్సిడి లోన్స్ అందించారని, క్రైస్తవ విద్యార్థులకు విదేశీ విద్యకు 40 లక్షలు అందించారన్నారు. అలాగే జెరూసలేం యాత్రకు, డీఎస్సీ కోచింగ్ లకు, చర్చిల నిర్మాణాలకు నిధులు కేటాయించి క్రైస్తవులకు ఆదరించారని, పేద క్రైస్తవ పెళ్లిళ్లకు ఒక్కొక్క పెళ్లికి 50 వీలు యిచ్చిన ఘనత చంద్ర బాబు నాయుడు కే దక్కుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం లో కొంతమంది పాస్టర్ల కు మాత్రమే 5 వెలు గౌరవ వేతనం తప్ప క్రైస్తవులకు ఏలాంటి లబ్ది చేకురాలేదని తెలిపారు. టిడిపి ప్రభుత్వం లో క్రైస్తవులకు వేల కోట్ల నిధులు కేటాయించి వారి అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని క్రైస్తవులు తెలుసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పెనుబాల ప్రేమ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, సిస్టర్ వాని, సెలాస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను దోచుకుంటున్న వైకాపా

విశాఖపట్నం రేడియంట్ భూములు విషయంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏదేదో చెప్పేస్తున్నారు. విశాఖ ను దోచుకుంటున్నారు, అలా దోచేస్తే చూస్తూ ఉరుకొము. మమ్మల్ని జైల్ కి పంపిన పోరాటం వెనకడుగు వెయ్యమని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మంగళవారం నాడు అయన మీడియాతో మాట్లాడుతూ. స్వయంగా సీఎం జగన్ రెడ్డి తమ్ముడు అనిల్ రెడ్డి తో క్యాపిటల్ లక్స్ ప్రాజెక్టు పేరు తో పెద్ద భూమాయకు దిగారు. విశాఖ లో పారిశ్రామిక వేత్తలని బెదిరించి ఆస్తులు లాకొంటున్నారు. జివిఎంసి పూర్వపు కమిషనర్ లక్ష్మి షా ను ఎందుకు బదిలీ చేశారు చెప్పాలి. వైయస్ భారతి ని జగన్ మోహన్ రెడ్డి భార్య గా, గృహిణి గా కాకుండా పారిశ్రామిక వేత్త, పత్రిక అధిపతి హోదాలో మాత్రమే ప్రశ్నించాం. రేడియంట్ అధినేత తమకు మిత్రుడు అయితే ఇన్ని సంవత్సరాలు ఎందుకు రిజిస్ట్రేషన్ పెండింగ్ లో పెట్టారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు రిజిస్ట్రేషన్ ఫీజు లు రాయితీ ఎందుకు కల్పించారు. విశాఖ లో ఇంత మంది బిల్డర్ లు వుండగా నెల్లూరు నుండి మీరే రావాలా? నెల్లూరు మహానుభావులు విజయ సాయి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి విశాఖ ను దోచేస్తున్నారని అన్నారు. విశాఖ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ వేము 5 వేల కోట్లు ఆస్తులు అక్రమించుకున్నామని విజయసాయి ట్విట్ చేశారు. వేము ఎక్కడ అక్రమించుకున్నామో,అక్రమాలు చేశామో చెప్పాలి. నేను షిర్డీ సాయి భక్తుడను.

## శ్రీవారి ఆలయం మూసివేత

### అన్నప్రసాద వితరణ నిలిపివేత

తిరుమల తిరుమల శ్రీవారి ఆలయం చంద్రగ్రహణం కారణంగా 12 గంటల పాటు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేశారు . సర్వదర్శనం,ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది. గ్రహణం కారణంగా ఈరోజు తిరుపతిలో జారీ చేసే ఎస్ఎస్డి టోకెన్లు రద్దు చేశారు. గ్రహణ సమయం ముగిసిన తర్వాత ఆలయాన్ని శుద్ధి చేసి వైకుంఠం -2 నుండి మాత్రమే భక్తులను అనుమతిస్తారు. ఈరోజు మధ్యాహ్నం 2.39 గంటల నుండి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఉదయం 8.40 నుండి రాత్రి 7.20 గంటలకు శ్రీవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతారు.

## ప్రకాశం వాసుల కు దక్కిన అరుదైన గౌరవం

ప్రకాశం కేంద్ర ప్రభుత్వం సహకారంతో రైతు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించే ఆలోచనతో కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ, రాష్ట్రాలకు చెందిన రైతులు స్వయం సమృద్ధి అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ మల్టీస్టేట్ కార్పొరేట్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఏర్పాటు చేసిన సొసైటీకి నవంబర్ 6న మూడు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాదులో ఎలక్షన్ నిర్వహించగా కర్ణాటక కు చెందిన ఏ. రాంబాబు సొసైటీ చైర్మన్ గా ఎన్నిక కాగా ప్రకాశం జిల్లా దర్శికి చెందిన ఫణిదపు వెంకటరావు వైస్ చైర్మన్ గా అలాగే ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్లుగా పి సురేష్ ఒ వెంకట కోటేశ్వరరావు లను ఎన్నుకోవడం జరిగింది ఆంధ్రప్రదేశ్ కి మూడు పదవులు రావడం ఎంతో సంతృప్తిగా ఉందని ప్రకాశం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైస్ చైర్మన్ ఫణిదపు వెంకట్రావు మాట్లాడుతూ రైతులకు సరైన మార్గంలో సరైన గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు పంట వేసే సమయంలో నాణ్యమైన విత్తనాలు అందిస్తామని తెలిపారు

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ అమల్లోకి తీసుకురావాలని ఏ ఈ వై ఎఫ్

ఎమ్మిగనూరు ( విభారె) ఎమ్మిగనూరు పట్టణంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నవంబర్ 25న పార్లమెంట్ మార్చ్ ని జయప్రదం చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఉపాధ్యక్షుడు పాలకొమ్మ రాజీవ్ పిలుపునిచ్చారు స్థానిక సిపిఐ పార్టీ ఆఫీసు నందు ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25న చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు నరేంద్ర మోడీ అధికారంలోకి రాకమందు ఎన్నికల సమయంలో ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఎనిమిది సంవత్సరాల గడుస్తున్న నేటికీ ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల సమస్యల గురించి ప్రశ్నిస్తే నిరుద్యోగులు పకోడీ బండ్లు పెట్టుకొని బ్రతకండి అంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 27 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు సత్తి చేయాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా యువతకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలులోకి తీసుకురావాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు తొత్తుగా వ్యవహరిస్తుందని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారతత్వం చేయడంలో పాటు నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా వ్యవస్థను కార్పొరేట్ వ్యవస్థలకు అప్పజెప్పడం జరుగుతుందని నూతన జాతీయా విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు నవంబర్ 25 ఢిల్లీలో జరిగే పార్లమెంటు మార్చ్ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి సమీముల్లా ఏఐవైఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు నరసింహులు గౌడ్ యాకోబు. రాజు. మహమ్మద్. కైఫు నరసింహులు తదితరులు పాల్గొన్నారు



# తాను గెలవడమే కాదు మరో నలుగురిని ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనుడు

### వైకాపా ఎమ్మెల్సీ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసి గోవిందరెడ్డి



బద్వేలు ఆయన ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగి ఆనుహ్యంగా బద్వేలు నియోజకవర్గ రాజకీయాల్లోకి ప్రవేశించారు ఇది జరిగి దాదాపు రెండు దశాబ్దాలు పైగా అయింది బద్వేల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను శాసిస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో ఆయన కుటుంబంతో గోవిందరెడ్డికి మంచి రాజకీయ సంబంధాలు ఉన్నాయి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తో ఉన్న అనుబంధంతో ఉమ్మడి రాష్ట్రంలో గోవిందరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు అప్పటివరకు బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను శాసిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ రావును కాదని అప్పుడే రాజకీయాల్లోకి వచ్చిన గోవింద్ రెడ్డికి బద్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చారు గోవింద్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేశారు అప్పటి సిటింగ్ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కే విజయమ్మ తో ఆయన పోటీపడి విజయం సాధించారు తర్వాత బద్వేల్ అసెంబ్లీ రిజర్వ్ కావడంతో డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుపతిలో ఉద్యోగం చేసుకుంటున్నా పోరుమామిళ్ల వాసి పీఎం కమలమ్మకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించి ఆమె విజయానికి ప్రధాన కారకులయ్యారు తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో రాజశేఖర్ రెడ్డి మృతి చెందడం ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ పెట్టడంతో అంతకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న గోవిందరెడ్డి ఆ పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు గోవింద్ రెడ్డి అనుచరులు కూడా వైయస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు అప్పటినుండి ఇప్పటివరకు గోవింద్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం వైకాపా రాజకీయాలను శాసిస్తూ వస్తున్నారు వివాద రహితుడుగా పేరుపొందిన గోవిందరెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి వైయస్ వైయస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నితుడు అని చెప్పాలి మృదు స్వబావి నిగర్వి అయిన గోవిందరెడ్డి అందరితో కలుపుగోలుగా ఉంటారు అవినీతికి ఆయన ఆమడ దూరం అని చెప్పాలి ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో గోవింద్ రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి 2014 ఎన్నికల్లో సైతం గోవింద్ రెడ్డి ప్రతిపాదించిన వ్యక్తికి జగన్మోహన్ రెడ్డి బద్వేల్ అసెంబ్లీ వైకాపా టికెట్ ఇచ్చారు పులివెందులలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న బద్వేల్ ప్రాంతవాసి తిరువీధి జయరాములు వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి అండతో విజయం సాధించారు గెలిచిన కొద్ది నెలలకే ఆయన అప్పటి అధికార పార్టీ తెలుగుదేశం పార్టీలో చేరారు 2019లో జరిగిన ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా డాక్టర్ వెంకటసుబ్బయ్య పోటీ చేశారు ఆయన కూడా గోవింద్ రెడ్డి అండదండలతో భారీ మెజార్టీతో విజయం సాధించారు అనారోగ్యం కారణంగా డాక్టర్ వెంకటసుబ్బయ్య ఎమ్మెల్యేగా ఉంటూ మృతి చెందారు 2021లో జరిగిన బద్వేలు ఉప ఎన్నికల్లో దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య సతీమణి డాక్టర్ సుధాకు వైకాపా టికెట్ ఇచ్చి ఆమెను నియోజకవర్గ చరిత్రలో ఎవరికి రాణి భారీ మెజార్టీతో విజయం సాధించారు ఆమె విజయంలో కూడా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ప్రధాన పాత్ర పోషించారు బద్వేలు నియోజకవర్గ రాజకీయ వైకాపా రాజకీయాలు ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి కనుసన్నాల్లో నడుస్తున్నాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు

## గ్రామీణ పథకం పై సమీక్ష సమావేశం.. ఎంపీడీవో



నందికొట్కూర్ నవంబర్:9: నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు పగిడ్యాల మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమైన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి వెంకటరమణ ఈ సందర్భంగా తెలియజేశారు. పగిడ్యాల మండలంలోని గ్రామ సచివాలయ మనకు సంబంధించిన ఇంజనీరింగ్ సహాయకులతో మన బడి నాడూ నేడు మరియు గృహ నిర్మాణంలు మరియు గ్రామీణ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీవీ రమణ. మండల విద్యాశాఖాధికారి పి సుభాన్. మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వర్లు. మరియు గృహనిర్మాణ శాఖ సహాయక ఇంజినీర్ వారు పాల్గొనడం జరిగినది. పై సమీక్షా సమావేశాన్ని ఉద్దేశించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీవీ రమణ మన బడి నాడూ నేడు యొక్క పనులను త్వరితంగా పూర్తి చేయవలసిందిగా మరియు గృహనిర్మాణంలో వేగవంతము చేయవలసిందిగా పలు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా మనబడి నాడు నేడు పనులు నాణ్యతగా ఉండేటట్లు చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాణ్యత లోపిస్తే. రాజీ పడే ప్రసక్తే లేదని మండల అభివృద్ధి అధికారి రమణ ఈ సందర్భంగా తెలియజేశారు

## ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు.



మంత్రాలయం : శ్రీ పరిమళ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు అండర్ 14 అండర్ 17 విభాగంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు .అండర్ 17 వాలీబాల్ బాలికల టీం అండర్ 14 బాల్ బ్యాడ్మింటన్ అండర్ 14 త్రో బాల్ బాలురు అండర్ 17 బాల్ బ్యాడ్మింటన్ బాలికలు అండర్ 14 విభాగంలో వంశి మొదటి స్థానం బాలికల విభాగంలో అస్మా సుల్తానా రాజేశ్వరి 100 మీటర్ల పరుగు పందెంలో హరిత సాయి ప్రసాద్ గౌడ్లు మొదపటి రెండో స్థానం లో ఉన్నారు వీరికి పాఠశాల కరస్పాండెంట్ సురేష్ కోనాపూర్ ఏవో ఈరన్న ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పిఆర్వో మధుసూదన్ రావు వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్ సంజీవ తదితరులు అభినందనలు తెలిపారు

# రిటైర్మెంట్ పై ఆసక్తికర వ్యాఖ్యలు కమల్ హాసన్..!

లోక నాయకుడు కమల్ హాసన్ బర్త్ డే నేడు. 1954 నవంబర్ 7న జన్మించిన కమల్ హాసన్ నేడు 68వ బర్త్ డేను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సినీ.. రాజకీయ ప్రముఖులు.. అభిమానులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కమల్ హాసన్ పుట్టిన రోజు సందర్భంగా నేషనల్ వైడ్ గా ఆయన పేరు ట్రెండింగ్ అవుతోంది.మూడేళ్ల వయసులోనే బాలనటుడిగా కమల్ హాసన్ వెండితెరకు పరిచయమయ్యాడు. తాను నటించిన మొదటి సినిమా 'కలాతూర్ కన్నమ్మ'కే బాలనటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నాడు. తన మొదటి సినిమాకే 2వేల పారితోషికం తీసుకున్నాడు. ఆ రోజుల్లో ఇది చాలా ఎక్కువని కమల్ హాసన్ ఒక ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారు. ఇక ఆ తర్వాత జాతీయ ఉత్తమ నటుడి అవార్డును కమల్ హాసన్ మూడుసార్లు దక్కించుకున్నాడు.బాలనటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న కమల్ హాసన్ పెద్దయ్యాక నటన వైపు వెళ్లాలని అనుకోలేదు. క్లాసికల్ డాన్స్.. సంగీతం నేర్చుకున్న కమల్ హాసన్ ఆ తర్వాత డాన్స్ అసిస్టెంట్ గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. టెక్నీషియన్ గా అక్కినేని నాగేశ్వర్ రావు నటించిన 'శ్రీమంతుడు' చిత్రానికి పని చేశాడు.



స్నేహితుడు ఆర్సీ సత్యన్ ప్రోత్సాహంతో రైటింగ్ స్కిల్స్ మెరుగు పర్చుకున్నాడు. కొరియోగ్రాఫర్ గా.. రైటర్ గా కొనసాగుతూ మధ్య అసిస్టెంట్ డైరెక్టర్ కావాలని కమల్ భావించాడు. ప్రముఖ దర్శకుడు కే బాలచందర్ ఓ సినిమా తీయబోతున్నారని తెలిసి లొకేషన్ వెళ్లారు. కమల్ ను చూసిన బాలచందర్ తనకు అసిస్టెంట్ డైరెక్టర్ అవకాశం ఇవ్వకుండా నటుడిగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. అలా వీరిద్దరి కాంబినేషన్ లో దాదాపు 35 సినిమాలు వచ్చాయి. '16 వయదినిలే'.. 'మరో చరిత్ర' వంటి సినిమాలు కమల్ హాసన్ కెరీర్ ను మలుపు తిప్పాయి.కమల హాసన్ తనకు ఏ పాత్ర ఇచ్చి ఒదిగి పోతాడు. 'అపూర్వ సహోదరర్గల్' లో మరుగుజ్జుగా.. గుణ మూవీలో అమాయకుడిగా.. ఆకలి రాజయంలో నిరుద్యోగిగా నటించిన ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు. 'స్వాతిముత్యం'.. 'సాగర సంగమం' వంటి క్లాసికల్ మూవీలోనూ.. 'నాయకుడు'.. 'భారతీయుడు'.. 'దశావతారం'.. 'విశ్వరూపం'.. 'విక్రమ్' వంటి యాక్షన్ మూవీలోనూ కమల్ తనదైన ముద్ర వేశాడు.క్లాస్.. మాస్ అనే తేడా లేకుండా సినిమాలు చేస్తూ కమల్ హాసన్ అభిమానులను మెస్మరైజ్ చేస్తున్నారు. మరోవైపు డైరెక్టర్ గా.. సింగర్ గా.. డాన్సర్ గా.. నటుడిగా.. నిర్మాతగా కమల్ హాసన్ బహుముఖ ప్రజ్ఞశాలిగా నిలిచారు. డైరెక్టర్ కమల్ హాసన్ తొలి సినిమా 'చాచీ 420'. ఆ తర్వాత 'హే రామ్'.. 'విరుమాండి'.. 'విశ్వరూపం' సినిమాలను తెరకెక్కించాడు.కుర్ర హీరోలకు ధీటుగా ఈ వయస్సులోనూ కమల్ హాసన్ బాక్సాఫీస్ వద్ద రఫ్ఫాడిస్తున్నాడు. కమల్ తాజా చిత్రం 'విక్రమ్' ప్యాన్ ఇండియా స్థాయిలో సూపర్ హిట్టుగా నిలిచింది. తన రిటైర్మెంట్ పై కమల్ తాజాగా స్పందిస్తూ తనకు యాక్టింగ్ అంటే ప్యాషన్ అని.. అందుకే ఇందులో కొనసాగుతున్నానని స్పష్టం చేశారు.ఇన్నేళ్ల తన సినీ ప్రయాణంలో ఇక చాలు అనే ఫీలింగ్ రాలేదని చెప్పారు. సినిమాను ప్రొఫెషన్ గా భావించలేదని.. అలా అనుకుంటే ఎప్పుడో రిటైర్మెంట్ అయ్యేవాడనని చెప్పాడు.కమల్ హాసన్ ప్రస్తుతం 'ఇండియన్ 2'.. 'విక్రమ్' సిరీసులతో బీజీగా ఉన్నారు. వీటితోపాటు మణిరత్నం దర్శకత్వంలో కమల్ ఓ సినిమా చేయబోతున్నాడు. కమల్ హసన్ కు ఇద్దరు కుమార్తెలు శృతి హాసన్.. అక్షర హాసన్ లు సైతం ఇండస్ట్రీలో కథానాయికలుగా రాణిస్తున్నారు.

## కింగ్ ఖాన్ వర్సెస్ దళపతి.. అట్లీ మల్టీస్టారర్?

కింగ్ ఖాన్ షారూక్ ఆలోచనా వైవిధ్యం ఇటీవల కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. సౌత్ లేనిదే నార్త్ లేదు! అన్న తీరుగా ఉంది అతడి వ్యవహారం. ఉత్తరాదిన బంపర్ హిట్లు కొడితే సరిపోదు దక్షిణాది నుంచి భారీ షేర్ రాబట్టకపోతే పాన్ ఇండియా స్టార్ కాలేమని ఖాన్ డిసైడ్ అయిపోయినట్టే కనిపిస్తోంది.పైగా ఇటీవలి కాలంలో 1000 కోట్ల క్లబ్ అనేది సౌత్ హీరోలైన ప్రభాస్- యష్- తారక్-చరణ్ లకు సాధ్యమైంది. సాటి బాలీవుడ్ హీరో అమీర్ ఖాన్ కూడా ఈ రేస్ లో అందరికంటే ముందున్నాడు. రాజమౌళి- ప్రశాంత్ నీల్ లాంటి వారికి ఈ క్లబ్ సులువు అయిపోయింది. ఇలాంటప్పుడు నార్త్ - సౌత్ లో మార్మోగే ఒక సంచలన విజయం అందుకుని పాన్ ఇండియా రేసులోకి రావాల్సిన అవసరం షారూఖ్ కి స్పష్టంగా కనిపిస్తోంది.ప్రస్తుతం కింగ్ ఖాన్ షారూక్ కథానాయకుడిగా అట్లీ రూపొందిస్తున్న జవాన్ ట్రెండింగ్ టాపిక్ గా మారుతోంది. ఈ మూవీలో దళపతి విజయ్ కూడా ఓ అతిథి పాత్రలో మెరవనున్నారనే టాక్ ఉంది. అయితే ఈ స్నేహానుబంధం ఇక్కడితో ఆగిపోదు... ఏదో ఒకరోజు ఆ ఇద్దరినీ కలుపుతూ అట్లీ ఓ భారీ మల్టీస్టారర్ తెరకెక్కించినా ఆశ్చర్యపోనవసరం లేదని విశ్లేషిస్తున్నారు.ఇదే ప్రశ్నను నేరుగా అభిమానులు ఖాన్ నే అడిగేస్తే ఆయన రియాక్షన్ పాజిటివ్ గా ఉంది. దళపతి విజయ్ తో సినిమా చేస్తారా? అని ఎంఐఎస్కేఐ సెషన్ లో ఒక అభిమాని అడిగారు. విజయ్- షారూఖ్ ఖాన్ లను కలిసి ఒక చిత్రంలో చూడాలని తన కోరికను వ్యక్తం చేశాడు. సూపర్ స్టార్ షారూక్ దీనికి వెంటనే స్పందించారు.షారూఖ్ తన పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడానికి ముంబైలోని తన నివాసం వెలుపల అర్ధరాత్రి అభిమానులను కలుసుకున్నప్పుడు అతను వారితో సంభాషించాడు. తదుపరి ప్రాజెక్ట్ లు సహా అనేక ప్రశ్నలకు ఖాన్ స్పందించారు.




## మిస్టర్ 360 'స్కై' షాట్ల వెనుక.. డైట్ సీక్రెట్ ఇదే..



అడిలైడ్: ఈ టీ20 ప్రపంచకప్‌లో టీమ్ఇండియా అనగానే గుర్తొచ్చే పేరు సూర్య కుమార్ యాదవ్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎలాంటి బంతైనా సరే బౌలర్లపై విరుచుకుపడుతూ ఆకాశమే హద్దుగా చెలరేగుతున్నాడీ స్కై(రాఐజ).మైదానంలో ఈ అద్భుతాలు ఎలా సాధ్యమవుతున్నాయి అంటే.. సరైన ప్రణాళికతో పాటు తన ఆహారపు అలవాట్లను మార్చుకోవడం కూడా ఓ కారణమని చెబుతున్నాడీ భారత యువ మిస్టర్ 360. మరి సూర్య డైట్ సీక్రెట్స్ ఏంటో మనమూ తెలుసుకుందాం..ఈ ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్‌తో కలిసి పనిచేస్తోన్న ప్రముఖ డైటీషియన్, స్పోర్ట్స్ న్యూట్రిషనిస్ట్ శ్వేతా భాటియా.. సూర్య ఆహారపు అలవాట్ల గురించి మీడియాతో పంచుకున్నారు. గత ఏడాది కాలంగా శ్వేత బృందం సూర్యతో కలిసి పనిచేస్తోంది. ఫిట్‌నెస్ పెంచుకునే క్రమంలో స్పోర్ట్స్ న్యూట్రిషన్‌పై ఈ బ్యాటర్‌కు వీరు అవగాహన కల్పిస్తున్నారు. "ఐదు పాయింట్ల అజెండాతో సూర్య డైట్‌ను మేం తీర్చిదిద్దాం. అతడిలో చురుకుదనం పెంచేలా కార్బోహైడ్రేట్ ఫుడ్ తీసుకోవడాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించాం. సూర్య డైట్ నుంచి అధిక కార్బోహైడ్రేట్ పదార్థాలను తొలగించాం. నట్స్, ఒమెగా 3 ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు ఇస్తున్నాం. ఇక గుడ్లు, మాంసం, చేపల వంటి మాంసాహారం నుంచి అధిక స్థాయిలో ప్రొటీన్లు అందేలా చూస్తున్నాం. పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకుంటున్నాడు. అథ్లెట్‌కు హైడ్రేషన్ చాలా ముఖ్యం. అందుకే ఎలక్ట్రోలైట్‌లు ఉండే ద్రవాలు ఇస్తున్నాం. శిక్షణ, మ్యాచ్‌ల సమయంలో అతడి ప్రదర్శన పెంచేలా బూస్టింగ్ సప్లిమెంట్‌లు తీసుకుంటున్నాడు'' అని శ్వేత వివరించారు.అనుకున్న లక్ష్యాలు సాధించాలంటే కొన్ని సార్లు త్యాగాలు తప్పవు. ముఖ్యంగా అథ్లెట్లు ఆహార విషయంలో చిన్న చిన్న ఆనందాలను వదులుకోవాల్సి ఉంటుంది. ఐస్‌క్రీమ్, బిర్యానీ, పిజ్జా వంటివి తినొద్దు. అయితే కొందరు చీట్ మీల్స్ పేరుతో వీటిని అప్పుడప్పుడు తీసుకుంటారు. కానీ ఈ విషయంలో సూర్య చాలా పర్‌ఫెక్ట్‌గా ఉంటాడని అంటున్నారు శ్వేత. డైట్ ప్రారంభించినప్పటి నుంచి జంక్ ఫుడ్స్ జోలికే వెళ్లడం లేదని చెబుతున్నారు. చీట్స్ మీల్స్‌కు దూరంగానే ఉంటాడట. ఒకవేళ ఎప్పుడైనా డైట్ వద్దని అనిపిస్తే.. చీట్ మీల్స్‌ను కూడా పక్కాగా ప్లాన్ చేస్తామని శ్వేత తెలిపారు. అతడి ప్రదర్శనపై ప్రభావం పడకుండా.. ఏ సమయంలో వాటిని తీసుకోవాలనేది చెబుతామని అన్నారు. ఇక సూర్య తరచుగా కెఫెన్ బూస్ట్ తాగుతాడు. 'కెఫెన్ ఒక పవర్ బూస్టర్. సూర్య తాగే పవర్ సప్లిమెంట్స్ డ్రింక్స్‌లో ఇది కూడా ఒకటి. అత్యంత శక్తిమంతంగా సూర్య షాట్లు కొట్టేందుకు ఈ బూస్టర్ సాయపడుతుంది" అని శ్వేత వివరించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190